


వివరాలు మెయిన్‌లో

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 28 మే , 2025 | పేజీలు : 06

**54 లక్షల మొక్కలు**

# వన మహోత్సవానికి సిద్ధం

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** వనమహోత్సవాన్ని ఆయా శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్‌వో సతీష్‌కుమార్ కన్వీనర్‌గా నిర్వహించిన వనమహోత్సవం, ఆటవి రక్షణ కమిటి సమావేశంలో ఆయన జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పంచాయతీరాజ్, డిఆర్‌డిఎ కలిసి 50.4 లక్షలు, అటవి శాఖ 2.3 లక్షలు, మున్సిపాలిటిలు 1.3 లక్షల మొక్కలు మొత్తం 54 లక్షల మొక్కలను వనమహోత్సవంలో నాటేందుకు సిద్ధంగా ఉంచినట్లు ఆయన తెలిపారు. పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ 25.87 లక్షల మొక్కలు, మున్సిపాలిటిలు 15 లక్షల , రెవిన్యూ లక్ష, వైద్య ఆరోగ్యశాఖ 22,500, పోలీస్‌శాఖ 27వేలు, ఇండస్ట్రీస్ 16వేలు, సోషల్ వెల్ఫేర్ 7వేలు, బిసి వేల్ఫేర్ 10వేలు, ట్రైబల్ వెల్ఫేర్ 4వేలు, మైనార్టీ వెల్ఫేర్ 7వేలు, ఆర్అండ్‌బి 15వేలు, ఎక్సైజ్ శాఖ 2 లక్షల మొక్కలను తమ పరిధిలో నాటాలని అదేశించారు. ఎక్సైజ్‌శాఖ వారు ఈత వనాలను సోసైటీల ద్వారా వారికి ప్రభుత్వం ఇచ్చిన స్థలాల్లో మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షకాలం మొదలైనందున




జూన్ 10వ తేదీలోపు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఉసిరి, మునగ, కరివేపాకుతో పాటు ఔషద మొక్కలను నాటాలని సూచించారు. వాటి రక్షణ బాధ్యత కూడా అధికారులే తీసుకోవాలని అన్నారు. అటవి రక్షణలో సంబంధిత అధికారులు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్‌శాఖ, రెవిన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదేశించారు. రిజర్వ్ ఫారెస్టు, ప్రభుత్వ భూములకు హద్దులు పక్కగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్‌పి కె.నర్సింహా మాట్లాడుతూ అటవి శాఖ వారికి భూసంరక్షణలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జా చేసే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి వివి అప్పారావు, ఆర్డీవోలు వేణుమాదవ్, సూర్యానారాయణ, శ్రీనివాసులు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డిపివో యాదగిరితో పాటు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్‌ల వద్ద కనీస సౌకర్యాలు ఏవీ?

## ఇబ్బందులు పడుతున్న వాహనదారులు..

## పట్టింపులేని అధికారులు..

**ప్రజా పక్షం /నల్లగొండ టౌన్** : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సైతం రోజురోజుకు పెట్రోల్, డీజిల్ బంకులు పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్నాయి. పెట్రోల్, డిజిల్ బంక్ ల వద్ద బంక్ యజమాన్యాలు వినియోగదారులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి... కేవలం నామ మాత్రంగా వసతులు కల్పిస్తున్నట్లు బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలోని కొన్ని బంక్ వద్ద పరిస్థితి ఇలానే ఉంది. పెట్రోల్, డిజిల్ పోయించుకోవడానికి వచ్చే వాహనదారులకు తాగు నీరు. టాయిలెట్స్, ప్రథమ చికిత్స బాక్స్,వాహనంలో గాలి నింపడానికి గాలిపంపును విధిగా బంక్ లలో యజమానులు ఏర్పాటు చేయాలి కానీ ప్రతి బంక్ వద్ద పై సౌకర్యాలు ఉన్నట్లు పెద్దపెద్ద బోర్డులు మాత్రమే కనిపిస్తాయి ఏ బంక్ వద్ద కూడా వాహనం టైర్లో గాలి నింపుకోవడానికి చెడిపోయిన మిషన్లో దర్శనమిస్తున్నాయని పలువురు వాహనదారులు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవిలో బంక్‌ల కు వచ్చే వాహనదారులకు విధిగా తాగునీటి వసతి కల్పించాల్సి ఉండగా బంకు యజమాన్యాలు మాత్రం పట్టించుకోవడం లేదనీ చాలా బంక్ ల వద్ద కనీసం తాగునీటి సౌకర్యం లేక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వాణిజ్యపరంగా ఆలోచించకుండా వినియోగదారులకు విధిగా కనీస వసతులు కల్పించాలనే నిబంధలు ఉన్నప్పటికీ ఆ నిబంధనాలను విస్మరిస్తున్నారని పలువురు వినియోగదారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వాటిని తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తికూడా చూడడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. రోజుకు లక్షల్లో వ్యాపారం నిర్వహిస్తున్న బంక్ నిర్వాహకులు ఇప్పటికైనా వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని పలువురు వాహన డిమాండ్ చేస్తున్నారు.

**పెట్రోల్ బంకుల వద్ద కనీస వసతులు ఏర్పాటు చేయడం లేదు :వాహనదారుడు చేపూరి అనిల్**

పెట్రోల్ బంకుల వద్ద వాహనదారులకు కనీస వసతులు ఏర్పాటు చేయడం లేదని నల్లగొండ పట్టణానికి చెందిన వాహనదారుడు చేపూరి అనిల్ ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ పోయించుకునే వాహనదారులకుతాగునీరు. టాయిలెట్స్, ప్రథమ చికిత్స బాక్స్. వాహనంలో గాలి నింపడానికి గాలిపంపు విధిగా ఏర్పాటు చేయాలన్నా నిబంధనలు ఉన్నప్పటికీ యాజమాన్యాలు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదనీ వెల్లడించారు.


# ఆదుకోండి...



## తల్లిదండ్రులు మరణించడంతో ఇల్లు లేక దీన స్థితిలో ఇద్దరు ఆడబిడ్డలు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకోలు





**ప్రజాపక్షం/చందంపేట:** నల్లగొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన పురం మాధవి కొండల్ దంపుతుల ఇద్దరు కుమార్తెలు కావేరి, మేఘన వీరి చిన్నతనంలోనే వారి తల్లి పురం మాధవి అనారోగ్యం కారణంగా మరణించగా మూడు సంవత్సరాలకే వారి తండ్రి పురం కొండల్ కూడా మరణించడంతో ఆ ఇద్దరు ఆడ బిడ్డలు అనాధలుగా మిగిలారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఆ ఇద్దరి ఆడ బిడ్డల బాధ్యత వారి పెద్దనాన్న పురం శ్యామ్ తీసుకోవడం జరిగింది. శ్యామ్ హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ ఆ ఇద్దరు ఆడబిడ్డలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. పెద్ద అమ్మాయి కావేరి ఇంటర్ పూర్తి చేయగా, చిన్న అమ్మాయి మేఘన ఇళ్లలో పనుల చేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్న పరిస్థితి. సొంత ఊరికి వచ్చినప్పుడు వారికి ఎలాంటి గూడు లేకపోవడంతో గుడిసెలో వారు కాలం వెళ్లదీస్తున్నారు. రెక్కాడితే కాని డొక్కాడని వారి జీవితాలు కనీసం సొంత గ్రామంలో సొంత గూడు కూడా లేకపోవడంతో ఆ ఆడబిడ్డలు తీవ్ర ఆవేదనకు గుర్తై గుడిసెలో ఉంటున్న నేపథ్యంలో రాత్రి సమయాల్లో వారికి ఎటువంటి ప్రమాదాలు ఎదురవుతాయే అని వారు భయాందోళనలో జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని అధికారులు చెప్పినప్పటికి పది సంవత్సరాల కాలంలో వారికి డబుల్ బెడ్రూం ఇల్లు రాకపోవడంతో తీవ్ర నీరాశ చెందారు. ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, దేవరకొండ ఎంఎల్‌ఏ బాలునాయక్, జిల్లా కలెక్టర్ తమపై దయ ఉంచి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేసి, ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా తొట్ల ప్రభాకర్‌గౌడ్ ఎన్నిక



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** సిపిఐ మండల కార్యదర్శిగా తొట్ల ప్రభాకర్‌గౌడ్‌ను నాలుగవ సారి ఎన్నికైనట్లు జిల్లా పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం ఉమ్మడి నూతన్ కల్ మండలంలోని ముకుందాపురం గ్రామంలో జరిగిన పార్టీ మండల మహాసభలో తొట్ల ప్రభాకర్‌గౌడ్‌ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా తొట్ల ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన సిపిఐ జిల్లా నాయకులను, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని వారు అన్నారు. ప్రభాకర్‌ను జిల్లా పార్టీకార్యవర్గ సభ్యులు ఎల్గంల యాదగిరి, రైతు సంఘం అధ్యక్షులు మూరుగుండ్ల లక్ష్మయ్య, నాయకులు దేసోజు భాస్కరచారి, బండి నర్సయ్య హర్షం వ్యక్తం చేశారు.

## పిసిసి నియామకాల్లో బిసిలకు ప్రాధాన్యత కల్పించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** త్వరలో జరగబోయే పీసీసీ రాష్ట్ర కార్యవర్గంలో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీకి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం పార్టీ పదవుల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించి సామాజిక న్యాయం చేయాలని కోరారు. పేరుకే సామాజిక న్యాయం అని చెప్తున్నారని కాని తెలంగాణాలో సామాజిక న్యాయం అమలు కావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేవలం ఒకేఒక సామాజిక వర్గానికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి పదవుల్లో కూడా బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, దొనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఎవరైనా విత్తన డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వన్‌టౌన్, టూటౌన్ సీఐలు మోతీరామ్, రాంనర్సయ్య, ఏవో సైదానాయక్‌లు అన్నారు. మంగళవారం పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోని విత్తన, ఫర్టిలైజర్స్ షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని, బిల్ బుక్స్, రికార్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డీలర్లు ఎమ్మార్పీకి మించి విత్తనాలను విక్రయించినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, వారి లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. వారి వెంట రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, వ్యవసాయ అధికారులు ఉన్నారు.




# అవసరం మేరకే రసాయనాలు వాడాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** పంటల సాగులో యూరియా వినియోగం తగ్గించి అవసరం మేరకే రసాయనాలను వాడాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ పి.స్పందన బట్ రైతులకు సూచించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శాస్త్రవేత్త డాక్టర్ పి.స్పందన బట్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా రసాయనాలు వాడకుండా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదులను తీసుకొని భద్రపరచుకోవాలని కష్ట కాలంలో నష్టపరిహారాన్ని పొందేందుకు ఈ రసీదులు ఉపయోగపడతాయని తెలిపారు. సాగునీటిని ఆదా చేసి భావితరాలను కాపాడేందుకు ప్రతి రైతు సహకరించాలని పంట మార్పిడి చేసి సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చునని తెలిపారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని రక్షించేందుకు కూడా రైతులంతా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం గ్రూప్ వన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండల వ్యవసాయ అధికారిని కే.వర్షిణను పిఎసిఎస్ డైరెక్టర్ ముత్యాల అంజయ్యతో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మొట్టమొదటగా వ్యవసాయ శాఖ అధికారణంగా నారాయణపురం మండలంలో బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రూప్ వన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆమెకు శాలువాతో సన్మానం చేసి గ్రామస్తులంతా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సింగిల్ విండో డైరెక్టర్ ముత్యాల అంజయ్య, పాపయ్య, నరసింహ, బి.శివకుమార్, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు రైస్ మిల్లు కూలి మృతి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** రైస్ మిల్లులో పనిచేసే కూలి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన మండలంలోని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మంగళవారం సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పరిధిలోని ఇంద్ర కీలాద్రి అగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లో పని చేస్తున్న బిహార్ రాష్ట్ర నివాసి కుమోద్ కుమార్ అనే వ్యక్తి తాను పని చేయు స్థలం నందు తవుడు వచ్చే గొట్టపు పైపు నందు తవుడు జామ్ అయి ఉండగా అట్టి గొట్టపు పైపును, మృతుడు పారా లాంటి ఐరన్ పైపు తో గట్టిగా కొట్టగా, గొట్టపు పైపు, దాని పై ఉన్న ఐరన్ రేకులు ఒక్కసారిగా కుప్ప కులి అతని పై పడగ, అతనికి తలకు కుడి బాగంలో, గదవ కింద, ఎడమ చేతికి రక్తగాయాలు అయ్యాయి. వెంటనే మృతుడిని వివేరా హాస్పిటల్ కి తరలించగ అక్కడ డ్యూటి డాక్టర్ పరీక్షించి అప్పటికే మృతి చెంది నట్టు నిర్ధారించి చెప్పగా, అట్టి మృతదేహాన్ని భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు.మృతుడి కి వరుసకు అన్న అయిన రాజు కుమార్ యాదవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవ పరీక్ష అనంతరం మృత దేహాన్ని రక్త బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

# కాల్వ పనులు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కాల్వ పనులు పూర్తి చేయాలని బీజేపీ భువనగిరి మండల అధ్యక్షులు చిర్క సురేష్ రెడ్డి అన్నారు. బస్వాపూర్ ప్రాజెక్ట్ నుండి మండలంలో వున్న గ్రామాలకు నీరు వేలే కాలువ నిర్మాణం పనులను భువనగిరి బై పాస్ వివేర హోటల్ వద్ద బీజేపీ మండల అధ్యక్షులు చిర్కా సురేష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణ పనులను రెండు నెలలో పూర్తి చేసి దిగువ గ్రామాలకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే చెప్పినా ఇంత వరకు పనులు పూర్తి కాలేదని అన్నారు. నీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కాలువ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేసి దిగువ గ్రామంలకు నీరు విడుదల చేయాలని లేని ఎడల బీజేపీ భువనగిరి మండల శాఖ ఆధ్వర్యంలో బారి ఎత్తున ఆందోళనలు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు సురేష్ గౌడ్, బీజేపీ భువనగిరి మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, జిల్లా నాయకులు క్యాసాని శ్రీనివాస్ యాదవ్, బబ్బురి శంకర్ గౌడ్, విజయం నాయకులు భువనగిరి సిద్ధు గౌడ్, తోటకూరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త బత్తిని సాయి పవన్ గౌడ్ మృతి చెందాడు. ఈ మేరకు మృతుని కుటుంబాన్ని బిజెపి మండల నాయకులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, జిల్లా నాయకులు క్యాసాని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు మట్ట ఆంజనేయులు, కిసాన్ మోర్చా నాయకులు పడమటి మాణిక్యం రెడ్డి, మండల నాయకులు గోరికంటి గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి ఉప్పలయ్య, సీనియర్ నాయకులు గొర్ల జంగయ్య, అలుగునూరి రమేష్, ఎల్గంల రమేష్, నాగు క్రాంతి కుమార్, ఎల్గంల వెంకటేష్, ఎల్గంల నగేష్ పాల్గొన్నారు.



## మద్యంతాగి న్యూసెన్స్ కేసులో రెండు రోజుల జైలుశిక్ష

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ లో 26వ తేదిన అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో చైన్ సుభాష్ అనే వ్యక్తి ఫుల్‌గా మద్యంతాగి బస్సు డ్రైవర్‌తో వాగ్వివాదానికి దిగి అక్కడ ఉన్న వారితో గొడవ పడుతూ దుర్బషలాడుతూండగా సమాచారం అందుకున్న టూటౌన్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో హైటెక్ బస్టాండ్‌కి వెళ్లి చైన్ సుభాష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 27న కోర్టులో హాజరుపర్చగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బివి రమణ చేను సుభాష్‌కు రెండు రోజుల జైలుశిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మద్యం సేవించి ప్రజలను ఇబ్బంది పెడితే గొడవకు దిగితే చట్టరీత్య చర్యలు తీసుకొబడతాయని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ బాపనయ్య, హరిష్, భూపాల్‌రెడ్డి, పురుషోత్తం, శివరాం, సైదులు పాల్గొన్నారు.

## ఆకలి తీర్చడం అభినందనీయం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద మంగళవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ వి 104ఏ రీజియన్ 6సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదలు, బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడివెల్లి శ్యాంసుందర్, శింగిరికొండ రవీందర్, బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శభరినాథ్, పబ్బతి వేణుమాదవ్, రాచకొండ శ్రీనివాస్, మాదుగుల మణికంఠ, శ్రీరంగం రాము, జూలకంటి నాగరాజు, యామా సుధాకర్ అరుణ, ఉమా తల్లాడ అశోక్, కందగట్ల రామకృష్ణ, రుద్రంగి శ్రీనివాస్, చందా వెంకన్న, కందిబండ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/మునగాల:** సమాజంలో ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముకుందాపురం సమీపంలోని ఇందిర ఆనాథ వృద్ధాశ్రమంలో ప్రభాకర్ రెండోకుమార్తె శ్రావ్య రక్షిత్ పెళ్లిరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి కుర్చీలు, భోజన ప్లేట్లు, గ్లాసులను వృద్ధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలోని వృద్ధులకు ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులు, రేషన్‌కార్డులు, పింఛన్లు అందజేయాలని కోరారు. ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, వృద్ధులు పాల్గొన్నారు.



## విస్తృతంగా వాహనాల తనిఖీ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మంగళవారం వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని ఐదు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఎస్సై యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు వాహనానికి నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ తో పాటు తప్పనిసరిగా బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా త్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా మైనర్లు వాహనాలు నడిపితే వారిపై కేసు నమోదు చేస్తామని అన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** సీనియర్ జర్నలిస్ట్ ఏతేమాద్ ఉర్దూ పత్రిక ప్రతినిధి అశ్వక్ అహ్మద్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని మంగళవారం పరామర్శించేందుకు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, జిల్లా నాయకులు పులిమామిడి మహేందర్ రెడ్డి, దోటి శ్రీనివాస్, రేవంత్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, కంది వేణుగోపాల్, జుబేర్ అహ్మద్, ఫహీముద్దీన్ తదితరులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి భగవంతుడు వారికి మనోధైర్యం కల్పించాలని వారు ప్రార్థించారు.

## రైతు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ నాంపల్లి:** కేంద్ర ప్రభుత్వం అందించే రైతు కార్డుల కొరకు నేడు వివిధ గ్రామాలలో అప్లికేషన్లు తీసుకోనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏఈఓలు ఉదయం10 గంటలకు అందుబాటులో ఉంటారని దరఖాస్తు చేయాలనుకునే రైతులు వివిధ గ్రామాల్లోని గ్రామపంచాయతీల్లో అప్లికేషన్ చేయించుకోవాలని సూచించారు.దరఖాస్తులు చేసుకునే రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్ నెంబరు లింక్ చేయబడిన నెంబర్ కలిగిన ఫోన్ తీసుకొని రావాలని తెలిపారు.

## యువత చెడు అలవాట్లకు దూరం

**ప్రజాపక్షం/మునగాల:** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్, మాదకద్రవ్యాల వైపు ఆలోచన వస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమాజంలో యువత మంచి, చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు కుటుంబంలో మన తల్లిదండ్రులు పొందే దుఃఖం బయటకు చెప్పుకోలేమన్నారు. యువత చెడు అలవాట్లకు మొదటి నుండే దూరంగా ఉండాలని తెలిపారు. నేటి యువత రేపటి భావి భారత పౌరులుగా తీర్చిద్దాలనే సంకల్పంతో ఉండాలని సూచించారు. సాంకేతికత కారణంగా చిన్న పిల్లలు సెల్‌ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచన విధానం మారిపోతుందని, దీని వల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు.

# గర్భిణీ మంచి ఆహారాన్ని తీసుకోవాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గర్భిణీతో ఉన్న తల్లి మంచి ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. ఆయన ఆదేశాల మేరకు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డిలు తన సిబ్బందితో కలిసి బుధవారం పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్‌లో గర్భిణి పావురాల సుస్మిత ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా సమయానికి మందులు వేసుకోవాలని ఈ సమయంలో జాగ్రతగా ఉండాలని సూచించారు. ఇలాంటి సమయంలో ఎలాంటి టెన్షన్స్ లేకుండా ఉండాలని తెలిపారు. గర్భిణీ స్త్రీకి పండ్లను అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్యదాయకం లాభదాయకమని చెప్పారు. ఆకుకూరలు, మెంతి, తోటకూర, పుంటికూరపప్పుతో ఆకుకూర కనీసం వారానికి రెండుసార్లు తీసుకోవాలని కోరారు. గ్లాస్ పాలు కొంచెం కొబ్బరి ముక్క ఎండినది /పచ్చిది తీసుకోవాలని పల్లీలు బెల్లంతో కలిపి, ఖర్జూర, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడడం, తద్వారా డబ్బు ఖర్చుకాకుండా నాణ్యమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ బడులు నిలబడాలి... చదువుల్లో అంతరాలు పోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ బడులు నిలబడాలి, చదువుల్లో అంతరాలు పోవాలని, ప్రభుత్వ బడుల్లో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని కోరుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సభలో మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో అంతరాలు లేని విద్య రావాలని, ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి పది శాతం నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతుల ఏర్పాటుకు కేంద్రం రూ.5వేల కోట్ల ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.ధనమూర్తి, జి.నాగమణి, బి.శ్రీనివాసచారి, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, చిన్నవెంకన్న, వేదశ్రీ, పి.రమణారెడ్డి, సత్యనారాయణరావు, ఎల్.మాధవరెడ్డి, రామయ్య, రవినాయక్, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో ప్రారంభమైన 'టిబి ముక్త్ భారత్ అభియాన్'



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పరిధిలో టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం డాక్టర్ నగేష్ ఆదేశాల మేరకు మంగళవారం నుండి ప్రారంభించినట్లుగా సూపర్వైజర్ కమలమ్మ తెలిపారు. అందులో భాగంగా వంద రోజుల పాటు పైలాన్ కాలనీ, హిల్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో టీబీ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. బిపి, షుగర్, కిడ్నీ డయాలసిస్, క్యాన్సర్, లివర్ సంబంధిత హై రిస్క్ అనారోగ్యాలతో బాధపడుతున్న వారికి, టీబీ పేషెంట్లకు ఈ పరీక్షలు నిర్వహించి నమూనాలను టెస్టింగ్ సెంటర్లకు పంపిస్తామన్నారు. రిపోర్టులు వచ్చిన తర్వాత అవసరమైన వారికి చికిత్సను అందిస్తామని తెలిపారు. ఈ విషయంలో నందికొండ మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బంది గంగాబాయి , లింగయ్య, ఆరోగ్య సలహాదారులు మంచానాయక్, ల్యాబ్ టెక్నీషియన్ అంజయ్య, ఆరోగ్యశ్రీ సిబ్బంది శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్‌వి యువజన విభాగం పట్టణ అధ్యక్షులు పెంట నితీష్, మండల అధ్యక్షులు ముల్లె నాగేంద్ర బాబు అన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల పై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్‌లో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ, మండల యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలపై చర్యలు తీసుకొని పక్షంలో భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి నాయకత్వంలో భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నాగారం సూరజ్, బిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు కంకల మహేష్, నాయకులు ఇండ్ల శ్రీను, యాస సంతోష్ రెడ్డి, మోత్కుపల్లి అజయ్, రొయ్యల పవన్, తుమ్మల వినోద్, భూషపక మనీష్, అరిగే విక్రాంత్, సురేష్ ముదిరాజ్, ఉదయగిరి ఆకాష్, రసాల లింగస్వామి, సుమన్, వేణు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పిఏపల్లి మండల కార్యదర్శిగా జయరాములు ఎన్నిక

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** సిపిఐ పీఏపల్లి మండల కార్యదర్శిగా కుంభం జయరాములు గౌడ్ ఎన్నిక అయ్యారు.సోమవారం అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద జరిగిన మండల మహాసభలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సహాయ కార్యదర్శిగా అంగడిపేటకు చెందిన నూనె కాంతారావు తో పాటు మరో ఏడుగురిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.మండల కమిటీ సభ్యులుగా అలుగుబెల్లి భాస్కర్ రెడ్డి,మునావత్ మోహన్, పులి ఉష భక్త్,లోకసాని నారాయణరెడ్డి,మద్దిమడుగు చిన్న వెంకటయ్య, వంగాల మల్లాచారి, మునావత్ రాంజీలు ఎన్నికయ్యారు. అదేవిధంగా గుడిపల్లి మండల కార్యదర్శిగా యాద ఆంజనేయులు ఎన్నిక కాగ మండల కమిటీ సభ్యులుగా మారయ్య, గోలి మారయ్య,గణపురం సత్తయ్య, గోలి సత్తయ్యలు ఎన్నికయ్యారు.

## అక్రమంగా గోవులను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** అక్రమంగా గోవులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గుడిపల్లి ఎస్ఐ కు వినతి పత్రం అందజేశారు.బక్రీద్ సందర్భంగా వందలకొద్దీ గోమాతలను గోవదాలకు తరలిస్తున్నారని సమితి సభ్యులు ఈ సందర్భంగ వాపోయారు.జాతీయ రహదారి పైన గల అంగడిపేట గుండా వందల కొద్ది ఆవులను విచక్షణ రహితంగా ఒక్కొక్క వాహనంలో పరిమితికి మించి తీసుకుని హైదరాబాద్ కు తరలించడం జరుగుతుందన్నారు.మండల పరిధిలోని రహదారి పైన ఒక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి గోవధకు అక్రమంగా తరలించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోని హిందువుల మనోభావాలను కాపాడాలని కోరారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో కామిశెట్టి నాగేష్ ,గణపురం సతీష్ ,చిలుముల అజయ్, చిలుముల కోటేష్,గణపురం సాయి కుమార్,చిమట సాయి యాదవ్,గుండ్లపల్లి హరీష్ తదితరులు ఉన్నారు.

## టిజెఎఫ్ రజతోత్సవ సభకు తరలిరండి

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ (టిజెఎఫ్) 25వ సంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీజేఎఫ్ వ్యవస్థాపకులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహిస్తున్న రజతోత్సవ సభనకు యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలిరావాలని టియూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు జూకంటి అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు కందుల శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంధ మల్ల రాజు, ఆసంఘం రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖాజా, నీల కిరణ్, బూడిద శ్రీహరి, కేతావత్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు హమీద్ పాషా, గడ్డమీది చంద్రం గౌడ్, జి.సంజీవరావు, నర్సింగరావు, కన్నె కంటి శ్రీనివాసచారి, భువనగిరి మండల అధ్యక్షుడు కురిమిండ్ల రాజు గౌడ్, బోయిన మల్లేశం, పిన్నింటి బలరాంరెడ్డి, దండు కృష్ణ, సురుపంగ కుమారస్వామి పాల్గొన్నారు.





## ఫర్టిలైజర్ షాపులు తనిఖీ

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను సోమవారం గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు తోపాటు మండల వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు.నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు షాపులలోనే విత్తనాలను తనిఖీ చేసి పలు సూచనలు హెచ్చరికలు చేశారు.ప్రభుత్వం సర్టిఫై చేసిన విత్తనాలు మాత్రమే అమ్మాలని ఆదేశించారు.విడివిత్తనాలను నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కుమారుడు ప్రేమ వివాహం చేసుకున్నాడని మనస్థాపంతో పురుగుల మందు తాగి నేరడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామానికి చెందిన ఎరుకల యాదయ్య గౌడ్(49) ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం చింతచెట్టుతండాకు వెలుతున్న రోడ్డు పక్కన ఒక నిర్మానుష్య స్థలంలో వ్యక్తి పడుకొని ఉండడం చూసి అటుగా వెళుతున్న తండా వాసులు మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అప్పటికే మృతిచెందిన యాదయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఎరుకల కృష్ణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

## నేరేడుగొమ్ము ఎస్ఐపై ఎస్పికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం మూలావాగుతండాలో 20 రోజుల క్రితం గొడవ జరగగా న్యాయం చేయాలని బాధితులు మూడావత్ బాబు, రెడ్యా లు నేరేడుగొమ్ము మండల పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి ఎస్ఐ సతీష్‌కు ఫిర్యాదు చేయగా ఎస్ఐ సతీష్ విషయం తెలుసుకోకుండా బాధితులపై బూతులు తిడుతూ, తమను బెదిరింపులకు గురిచేసి, తమ వద్ద నుండి రూ. 10వేలు తీసుకున్నాడని బాధితులైన తమకు గాయాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా పట్టించుకోకుండా ఎస్ఐ సతీష్ ఆసుపత్రికి వచ్చి మరి తమను దుషించారని తక్షణమే ఎస్ఐ సతీష్ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మంగళ వారం నల్గొండ జిల్లా ఎస్పికి బాధితులు ఫిర్యాదు చేశారు.



# పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి



**ప్రజాపక్షం/భువనగిరి :** దేశ మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా భువనగిరిలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీసీసీ జనరల్ సెక్రెటరీ పి.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే భారతదేశం ఉన్నత శిఖరాలకు ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిపిట్టల బాలరాజ్, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, టౌన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ వడిచర్లకృష్ణ యాదవ్, పడిగెల ప్రదీప్, కరెంకొండ వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ తాడూరు నరసింహ, సీనియర్ మైనార్టీ నాయకులు ఎండి.షరీఫ్, చిన్నగారి బలరాం, ఎండి అబ్బాస్, వడిచర్ల యాదగిరి, చిలువేర్ రమేష్, బెండ ఆంజనేయులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ ఉద్యాన శాస్త్ర విభాగకులు, డా కె.చైతన్య, రమ్యశ్రీ, చంద్రహాస్, ప్రణతి, కె.రాజ్ గురు ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో మంగళవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగునీటి ఆదాచేయు పద్ధతి, తక్కువ యూరియా వినియోగం, సాగు ఖర్చు తగ్గించే విధానం, ఎరువులు, విత్తనాలు మందుల కొనుగోలు రశీదుల భద్రపరుచుకునే వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎం.ఉమ, గ్రామ ప్రత్యేక అధికారి రామారావ్, జెస్సీ, తిరుమల్ రావ్, రైతులు నరేందర్ రెడ్డి, ధూప్ సింగ్ నాయక్, రాజయ్య, వెంకటస్వామి, బాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** గత సంవత్సరం ప్రమాదవశాత్తు మరణించిన లక్ష్మీ దేవి కాల్వ గ్రామానికి చెందిన నిమ్మల చిన్న వీరయ్య కుటుంబ సభ్యులు భార్య శంకరమ్మ, కుమారుడు మహేష్, కుమార్తె మౌనికలకు 20 లక్షల బీమా చెక్కుని అడ్డగూడూరు టిజిబి బ్యాంకు మేనేజర్ బి.రాజేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ మేనేజర్ ఆపరేషన్ సూరజ్ భూటో, డిఎఫ్ఐసి విష్ణువర్ధన,ఎస్బిఐ జనరల్ సి ఎస్ ఎం జిలాని పాష సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీబీ అడ్డగూడూరు బ్రాంచ్ మేనేజర్ బి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్న ప్రతి ఒక్కరూ సంవత్సరానికి 2000 వ్యక్తిగత బీమా చెల్లించడం ద్వారా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్, వరద నీటిలో కొట్టుకపోవడం, విద్యుత్ ఘాతం, పాము కాటు, తేలుకాటు భూకంపం, ఏ ఇతర అనుకోని సంఘటన వల్ల మరణించినవ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 40 లక్షల చెక్కుని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుంది అన్నారు. మరణించిన రైతు వీరయ్య గతంలో వారి ఊరి పెద్దమనిషి రవీందర్ రావు సూచన తో క్రాప్ లోన్ తీసుకున్న సందర్భంలో అతనికి అప్పుడు ఉన్న 1000 రూపాయల ఇన్సూరెన్స్ కు వారి కుటుంబ సభ్యులకు రూ.20 లక్షలు బ్యాంకు ద్వారా అందించడం జరిగిందని కుటుంబ పెద్ద లేని లోటుని వారికి ఆర్థికంగా భరోసా ఇవ్వడం కోసం బ్యాంకులు ఎల్లవేళలా ఖాతాదారులకు సేవలు అందిస్తాయని తెలిపారు. మనం మంచిగా ఉన్నప్పుడే ఇన్సూరెన్స్ కట్టడం ద్వారా ఏదైనా అనుకోని సంఘటనలో మరణిస్తే వారి కుటుంబానికి ఎంతో కొంత డబ్బులు తోడ్పడతాయని ప్రతి ఒక్కరు రూ.2000 సంవత్సరానికి బ్యాంకులో ఇన్సూరెన్స్ కట్టినట్లయితే మీ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ కె.నాగార్జున, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బిడి ఎం.శ్యాం, క్షర్కు రవి గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులు నిలబడాలి



**ప్రజాపక్షం/డిండి:** తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో అంతరాలు లేని సమాజం కోసం ప్రజలందరూ పాటుపడతాం అనే సంకల్పంతో ముందుకు పోతున్న ప్రచార జాత రెండవ రోజు మంగళవారం డిండి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో అంతరాలు లేని విద్య ఏర్పడాలంటే పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదవడం ద్వారా ఇది సాధ్యమవుతుందని, ఏ ప్రైవేట్ బడిలో లక్షలు పోసి చదువుతున్నటువంటి విద్యార్థి ప్రభుత్వ బడిలో ఎలాంటి ఫీజులు లేకుండా చదువుతున్న పేద విద్యార్థికి అంతరం ఏర్పడుతుందనిప్రభుత్వం ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమానికి టిఎస్ యూటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు రామారావు, కోశాధికారి శ్రీను, ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఖాజారహమతుల్లా, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్యాంసుందర్‌శ్యాంసుందర్, సీనియర్ నాయకులు తిరుపతయ్య, యాదయ్య, కార్యకర్తలు నాగలక్ష్మీ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బ కాల్వ రోడ్డు పనులు షూరు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పక్క నుండి దుబ్బ కాలువ రోడ్డు గత కొన్ని నెలలుగా సుమారు 500 మీటర్ల వరకు గుంతల మయంగా ఏర్పడి అసంపూర్తిగా ఉన్న రోడ్డుకు పనులు కొనసాగుతున్నాయి. గుంతల మయంగా ఉన్నరోడ్డుపై వాహనదారులు వెళ్లాలంటే నాన్న తంతాలు పడి పోవాల్సిన పరిస్థితి ఉండేది మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొన్ని రోజుల క్రితం ఇంటిగ్రేటెడ్ స్కూలు స్థల పరిశీల కోసం వెళ్లే సమయంలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును చూసి రోడ్డు మరమ్మత్తులు వెంటనే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు దారి చేయడంతో గత మూడు రోజులుగా బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. దీంతో ఆ రోడ్డు మార్గం సులభతరం కావడంతో ఆ రోడ్డు వెంట వెళ్లే వాహనదారులు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


## ఆర్‌డిఒ రమణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల చండూరు ఆర్డీవోగా ఇంచార్జీ బాధ్యతలు స్వీకరించిన దేవరకొండ ఆర్డీఓ రమణా రెడ్డిని మంగళవారం చండూరు ఆర్డీవో కార్యాలయంలో పలువురు నాయకీయ పార్టీల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆర్డీవో రమణారెడ్డిని కలిసిన వారిలో సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్లరాజు సతీష్ కుమార్, బిఆర్ఎస్ చండూరు మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు , దోటి వెంకన్న, కుంభం నరహరి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్ గౌడ్ , ఉపాధ్యక్షుడు కురుపాటి సుదర్శన్ , ఇరిగి రామకృష్ణ ఉన్నారు.

## భయభ్రాంతులకు గురవుతున్న గ్రామాల ప్రజలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని పలు గ్రామాలపై రాత్రి వేళలో తిరుగుతున్న డ్రోన్లను చూసి ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని నాగిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ రావి కిరణ్ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజుల నుంచి నాగిరెడ్డిపల్లి, నమాత్ పల్లి, నందనంతో పాటు బోడగుట్ట, ఆశ్రమం పై రాత్రి 8 గంటల నుంచి మధ్యరాత్రి 12 గంటల వరకు గుర్తు తెలియని వ్యక్తులు ఐదు డ్రోన్ కెమెరాలను గ్రామాలపై విడిచి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. గ్రామాలపై తిరిగే డ్రోన్లను చూసి ఆయా గ్రామాల ప్రజలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ డ్రోన్లు పంపించే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.






## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/చందంపేట;** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మంగళవారం చందంపేట మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్ దుకాణలలో ఎస్ఐ లోకేష్, మండల అగ్రికల్చర్ ఏవో లక్పతి నాయకులు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,రైతులు లైసెన్స్ ఉన్న వ్యాపారు వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని, ఎవరైన లైసెన్స్‌లేకుండా విత్తనాలను విక్రయిస్తే పోలీసు, వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## నీలిమందు పిచికారీపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి** :రైతన్నలకు నీలిమందు పిచికారిపై అవగాహన కల్పించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వరికుప్పల శ్రీరాములు,మండల నాయకుడు నామిరెడ్డి అంతిరెడ్డిలు మండల వ్యవసాయ అధికారికి వివిధ పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలిమందు పిచికారి చేయు సమయంలో అవగాహన లేక రైతన్నల అనారోగ్యానికి గురి అవుతున్నారని అన్నారు.రైతులకు పిచికారి సమయంలో వేసుకునే దుస్తులను ప్రభుత్వం సరపర చేయాలని అదేవిధంగా తగిన చర్యలు జాగ్రత్తలను సుచనలను మండల వ్యవసాయ అధికారులు చేయాలన్నారు.

## అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు జూన్ 21 వరకు

**ప్రజాపక్షం/ మానవపాడుః** జోగులాంబ గద్వాల జిల్లా మనవపాడు మండల కేంద్రంలో ఉన్న గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ ఆఫీస్ ఈ గ్రామంలో ఉన్న ప్రభుత్వ హాస్పిటర్ లో ఈ నెల మే 27 నుండి జూన్ 21 వరకు అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్!! ఖమ్మున్ షా బేగం యోగ చెయ్యడం వల్ల అనేక ఆరోగ్య లాభాలు కలుగుతాయి మానసికంగా శారీరకంగా మన ఆరోగ్యాలు చక్క పరచుకోవచ్చు అంతే కాకుండ ఎన్నో ఏండ్ల నుండి ఎన్నో రకాల మొండి జబ్బులను యోగ ద్వారా నయం చేసుకోవచ్చు ఈ మంచి యోగ అవకాశాన్ని ఈ మానవపాడు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేదిక్ డాక్టర్!! ఖమ్మున్ షా బేగం అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఆశ వర్కర్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కార్యదర్శులపై కక్ష సాధింపు చర్యలు




**ప్రజాపక్షం/మునుగోడు:** వివిధ గ్రామాల ఎస్‌సి, ఎస్‌టి, బీసీ వెనుకబడిన సామాజిక కార్యదర్శుల పైన మండల ఇన్చార్జి ఎంపిడిఓ విజయ్ భాస్కర్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లగ్గారి నరసింహ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి గురుజ రామచంద్రం డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నిరుపేద కుటుంబాలకు చెందిన కార్యదర్శుల పైన ఇంచార్జ్ ఎంపిడిఓ కక్ష సాధింపు చర్యలు చేపడుతూ ఆయనకు అనుకూలంగా పనిచేస్తలేరని అతిఉత్సాహంతో ఏ మండలాలలో లేని విధంగా ఏ,బి,సి గ్రేడ్లు చేసి కార్యదర్శులను ఇతర మండలాలకు బదిలీ చేయాలని ఉన్నత అధికారులకు సిఫారసులు చేయడం సరైంది కాదని మండిపడ్డారు. గ్రామాలలో ఇప్పటివరకు ప్రజా ప్రతినిధుల పాలన లేకపోవడంతో గ్రామ అభివృద్ధి కోసం ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ నిత్యం కృషి చేస్తున్న కార్యదర్శుల పైన కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని బదిలీలు చేయడం సరైనది కాదని అన్నారు. మండల కేంద్రంలో పొట్టకూటికోసం రోడ్లమీద చిరు వ్యాపారాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారిని రోడ్ల మీది నుంచి తోపుడు బండ్లు ను తొలగించాలని లేని యెడల జారీ నామాలు విధిస్తామనడం సరైనది కాదని చిరు వ్యాపారస్తుల మీద ఇంచార్జ్ ఎంపిడిఓవేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మాజీ జెడ్పిటిసి గోసుకొండ లింగయ్య, మండల కార్యవర్గ సభ్యులు ఉప్పునూతల రమేష్, దుబ్బ వెంకన్న, వనం వెంకన్న, మండల కౌన్సిల్ సభ్యులు ఎండీ జానీ,కురుమూర్తి ముత్తయ్య పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధిః** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వరి రైతులు పొగాకు రైతులు యొక్క సమస్యల గురించి జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ కి బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధా రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ వరి ధాన్యం విషయానికి వస్తే ఐకెపి సెంటర్ వాళ్లు తూకం పట్టిన సమయంలో తేమ శాతం వారి నియమ నిబంధన ప్రకారం ఉంటుంది. తూకం అయిన తర్వాత రైస్ మిల్లుల దగ్గర కాలయాపన అయినందుకు వారికి చేరి వరి పంటను దింపే సమయానికి ఇప్పుడున్నటువంటి వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం పెరుగుతున్నట్లు కనిపిస్తుంది. రైతులకు దీని వలన రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు దింపుకోవడం లేదు. దీని వలన రైతులకు తీవ్రమైన ఇబ్బంది కలుగుతుంది. రైతుల తరపున తీవ్రమైన ఇబ్బంది కలుగుతుంది. రైతుల తరపున మా యొక్క డిమాండు ఏమిటంటే ఐకెపి సెంటర్‌లో తూకం వేసిన సందర్భంలో తేమ శాతం పరిగణలోకి తీసుకుని తూకం అయిన 7 రోజుల లోపల రైతులకు బిల్లులు చెల్లించి రైతులకు ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జోగులాంబ డిమాండు చేస్తున్నామని అన్నారు. అదే విధంగా



జిల్లాలో పొగాకు రైతుల విషయానికి వస్తే పొగాకు కంపెని వాళ్లు రైతులకు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. ధర విషయంలో తూకం విషయంలో చెల్లింపుల విషయంలో రైతులకు తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాం. అగ్రిమెంట్ సందర్భంలో ఇచ్చినటువంటి ధరను ఎలాంటి షరతు లేకుండా కంపెని వారుతీసుకోవాలని డిమాండు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎక్భోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకటరాములు, అక్కల రమాదేవి, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవాదాస్, బిజెపి నాయకులు కెకె రెడ్డి, శ్యాంరావ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, రామకృష్ణ, రాజు యాదవ్, సురేష్, వెంకటేశ్, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీల్లో సామాజిక బృందం

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 202425 సంవత్సరంలో జరిగిన పనుల్లోనూ భాగంగా సమాధిగా తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుంది. మంగళవారం అలంపూర్ మండలంలోని గ్రామ పంచాయతీ లోని చేపట్టిన ఉపాధి పనులను రికార్డులను సామాజిక బృందానికి అందచేశారు. బుధవారం నుంచి అట్టి పనులు పరిశీల నిమిత్తం పరిశీలన చేస్తున్నామని ఎస్‌ఆర్పి వెంకన్న తెలిపారు. మండలంలో చేపట్టిన పనులు సుమారు 151 ఉన్నట్లు మొత్తం నిధులు ఖర్చు మూడు కోట్ల 58 లక్షలు ఖర్చయినట్లు ఏపీవో రాజు తెలిపారు. దీని పై మొత్తానికి అధికారులు పనుల్లో పర్యవేక్షణ చేసి తుది నివేదిక ప్రజా వేదిక ద్వారా తెలియజేస్తారని వారు పేర్కొన్నారు. డిఆర్పీలు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు.





## రజితోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మోత్కూర్ :** తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టీజేఎఫ్ ) 25వ సంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్‌లో నిర్వహిస్తున్న (25 వసంతాల సంబరం) రజితోత్సవ సభను విజయవంతం చేయాలని టీజేఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ ఇర్ఫాన్, జిల్లా కమిటీ సభ్యులు పంగ నర్సింగరావు కోరారు మంగళవారం నాడు మోత్కూర్ టీజెఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో రజితోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం హక్కుల కోసం టీజేఎఫ్ ముందుండి పోరాడుతుందన్నారు. సభకు జర్నలిస్టులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూర్ ప్రదీప్ శర్మ, తెలంగాణ జర్నలిస్టుల ఫోరం మోత్కూర్ మండల అధ్యక్షులు కూరల వెంకన్న, ఉపాధ్యక్షుడు వారాలను రాకేష్, అవిశెట్టి యాదగిరి, మోత్కూర్ రమేష్, గోపాలయ తదితరులు పాల్గొన్నారు.

## బిసి డి నుండి బిసిఏలోకి మార్చాలి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఎ లోకి మార్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షరాలు పుష్పలత అన్నారు. మంగళవారం భువనగిరిలో జరిగిన ముదిరాజ్ నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముదిరాజ్‌లను బిసి డి నుండి బిసి ఏ మార్చాలని డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నట్లు ఆమె చెప్పారు. రాష్టంలో ఎక్కువ మంది జనాభా ముదిరాజ్ లే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బర్ల పోచయ్య, కె.సోమయ్య, శ్రీను, జె.సంతోష్, దశరథ్, నర్సింహా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3 నుండి 17 వరకు భూభారతి సదస్సులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో వచ్చే నెల 3 నుండి 17 వరకు భూభారతి సదస్సులు నిర్వహించనున్నట్లు పోచంపల్లి తాసిల్దారు పి.శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తేదీలవారీగా ఏఏ గ్రామాలలో ఎప్పుడు సదస్సు నిర్వహిస్తారో ఎమ్మార్వో కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరగనున్న ఈ సదస్సులో రైతులతో పాటు భూ యజమానులు పట్టాదారులు సాదా బైనామా కలిగిన యజమానులందరూ తమ సమస్యలను చెప్పుకొని పరిష్కార మార్గాలను సూచించనున్నట్లు తెలిపారు.

## స్కూల్ అసిస్టెంట్లకు శిక్షణ తరగతులు

**ప్రజాపక్షం/ఉండవెల్లిః** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసే ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టులపైన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ శివప్రసాద్ మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం అల్లంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి జూనియర్ కళాశాల యందు మానవపాడు , ఉండవెల్లి, రాజోలి, వడ్డేపల్లి, అల్లంపూరు, ఇటిక్యాల మండలాల్లోని ఫిజికల్ సైన్స్ లెక్కలు బయో సైన్సు తెలుగు హిందీ, సబ్జెక్టుల పైన టీచింగ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు చెప్పేందుకు ప్రభుత్వం ఉన్నతాధికారులు ఈ శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల ఇంచార్జి జిహెచ్‌ఎం హేమలత, డిస్టిక్ రిసోర్సు పర్సన్ వెంకటేశ్, రాఘవేందర్, విశిష్ట సెంటర్ స్టేట్ రిసోర్సు పర్సన్స్ గీత హ్యాండ్ వాణి ఆల్ సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా మండలాల విద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

## -కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జిల్లాలోని భవిత కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో భవిత కేంద్రాల నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎనిమిది భవిత కేంద్రాలు, 14 నాన్ భవిత కేంద్రాలు ఉన్నాయన్నారు. రాబోయే 20 రోజుల్లో ఎనిమిది భవిత కేంద్రాల్లో టాయిలెట్లు, వాష్‌రూములు ఏర్పాటు చేయాలన్నారు. ఆకర్షణీయంగా భవిత కేంద్రాలకు పెయింటింగ్ వేయాలన్నారు. కేంద్రాలకు కావాల్సిన పరికరాలను సమకూర్చాలన్నారు. ఎంత మంది పిల్లలకు రవాణా సౌకర్యం కావాలో గుర్తించి రవాణా సౌకర్యానికి రూటు మ్యాపు సిద్దం చేయాలన్నారు. జిల్లాలో బడిబాట కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలన్నారు. జీరో నమోదు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధన పై చైతన్యం తేవాలన్నారు. పాఠశాలల్లో మిగులు వసతుల కల్పన పనులు వెంటనే చేపట్టాలన్నారు. రీ పెయింటింగ్, టాయిలెట్లు, సుందరీకరణ పనులు ఉంటే బడిబాట కార్యక్రమానికి ముం దే చేపట్టాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో భోజనం పై అధికారులు దృష్టి సారించాలన్నారు. రుచి, శుచికరమైన భోజనం పిల్లలకు అందేలా చూడాలన్నారు. సిబ్బంది పిల్లలతో కలిసి భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. సత్యనారాయణ, సిఎంవో రాజశేఖర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్తా సైనికుల్లా పని చేయాలి

## -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** నెల రోజుల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండి సైనికులా పని చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సారపాక సిపిఐ ఆఫీస్‌లో మండల కార్యవర్గ సమావేశంలో సిపిఐ మండల నాయకులు సబ్కా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని శాఖ సమావేశాలు ఘనంగా నిర్వహించుకోవాలని, అలాగే వచ్చే నెల 18వ తేదీన జరిగే మండల మహాసభను జయప్రదం చేయాలన్నారు. బూర్గంపాడు మండలంలో ఉప్పుసాక పంచాయితీ రాజీవ్‌నగర్‌లో, సారపాక పంచాయితీలోని శ్రీరాంపురం ఎస్టీ కాలనీలో పోడు సాగు చేసుకుంటున్నా అమాయక గిరిజనులపై ఫారెస్ట్ వారి దాడులు ఆపాలన్నారు. గత 30 సంవత్సరాల నుండి పోడు కొట్టి వ్యవసాయం చేసుకుంటున్నారని, వారిని ఇబ్బంది పెడితే భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. అమాయక గిరిజనులను వేధించడం మంచి పద్ధతి కాదన్నారు. ఈకార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి ముచ్చా వెంకటేశ్వరరావు(లడ్డా), సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు, ఎస్ సుబ్బారెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, నాయకులు జహీర్, పిచ్చమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మృతి.. తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది...

## మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాణోత్ మదన్‌లాల్ మృతి తనకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలోని కవిరాజ్ నగర్ నందు గల మదన్ లాల్ నివాసానికి మాజీ ఎంపి నామా నాగేశ్వరరావు, మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకట వీరయ్యలు చేరుకుని, మదన్ లాల్ భౌతికకాయానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాల్లోకొచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పై పోరాటం చేసిన నాయకుడు మదన్ లాల్ అన్నారు. గెలిచిన, ఓడిన ప్రజల పక్షాన నిలబడ్డారని, పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఆయన పనితీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. మదన్‌లాల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, బడుగు బలహీన వర్గాలకు తీరని లోటని సండ్ర పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా వైరా నియోజకవర్గంలో మదన్‌లాల్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు. ఆయన ఎప్పుడు ప్రజల మధ్య ఉండే నాయకుడిగా పేరుగాంచారని, ఎల్లప్పుడూ ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండేవారని తెలిపారు. నియోజకవర్గంలో సామాజిక న్యాయం కోసం ఎంతో పోరాడిన మదన్‌లాల్, గిరిజనుల సమస్యలపై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. చివరి దాకా పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నారని సండ్ర తెలిపారు. మదన్ లాల్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు, అనుచరులకు, అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని సండ్ర అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, వైరా బిఆర్ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, దిశా కమిటీ మాజీ సభ్యులు, మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జునరావు, మాజీ ఎంపీపీ సామినేని హరి ప్రసాద్, వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మోరంపూడి ప్రసాదరావు, గొడ్డేటి మాధవరావు, బత్తుల శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, ఏదునూరి శ్రీను, పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, రాంబాబు, నరేష్ తదితరులున్నారు.

# మదన్‌లాల్ భౌతికఖాయానికి నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ మరణించిన వార్త తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పోట్ల నాగేశ్వరరావు, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ ఖమ్మంలో మదన్‌లాల్ నివాసానికి వెళ్లి మదన్‌లాల్ భౌతికఖాయం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మదన్‌లాల్ కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. నివాళి అర్పించిన వారిలో జైపాల్, వడ్డే నారాయణరావు, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, రాంపూడి రోశయ్య, పాలేటి నర్సింహారావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, దార్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత గల నాయకున్ని కోల్పోయాం

## -మదన్‌లాల్‌కు సిపిఐ నేతల నివాళి




**ప్రజాపక్షం/ఖమ్మం :** ఖమ్మంజిల్లా రాజకీయాల్లో ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి నిబద్ధతతో పనిచేసే ప్రజా నాయకున్ని కోల్పోయామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. గుండెపోటుతో మరణించిన మదన్‌లాల్ మృతదేహానికి బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ జిల్లా రాజకీయాలకు మదన్‌లాల్ మృతి తీవ్ర నష్టమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు అన్నారు. మండలంలోని చెరువు మాధరం, నాచేపల్లి, ముజ్జిగుడెం రైతు వేదికల వద్ద ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంగళవారం మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పేదవాడి కి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలిపారు. ఏడాదిలోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యం. యర్రయ్య, తహశీల్దార్ వి.వేంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు ఈవురి శ్రీనివాస్ రెడ్డి, గోళ్ల శ్రీనివాస్ రావు, కె.నాగేశ్వరరావ, మరికంటి రమేష్, గండు సైదులు, గోపి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పది సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జూన్ 3 నుండి 13 వరకు నిర్వహించ తలపెట్టిన 10వ తరగతి సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 9.30 గం. నుండి మధ్యాహ్నం 12.30 గం. వరకు జరిగే పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాల్లో 1367 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ వెంకటేశ్వరా చారి, వైద్యశాఖాధికారి భాస్కర్ నాయక్, విద్యుత్, పోస్టల్, మున్సిపల్ , పంచాయితీ శాఖల అదికారులు పాల్గొన్నారు.

# రాయితీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం సొసైటీలో రాయితీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జిలుగులు, జనుములను రాయితీపై రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు తమ పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్‌తో క్లస్టర్ పరిధిలోని ఏఈల వద్ద కూపన్లు పొంది ఆ కూపన్లను సొసైటీలో అందించి విత్తనాలు పొందవచ్చునని తెలిపారు. రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు, వ్యవసాయ అధికారులు ఉమామహేశ్వరరెడ్డి, కిషోర్‌బాబు, ఏఈవోలు శిరణ్మయి, దివ్య, సొసైటీ సెక్రటరీ తిరుపతిరావు, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే లైసెన్స్ రద్దు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** మండల కేంద్రమైన చంద్రుగొండలోని ఎరువులు, విత్తనాల విక్రయ దుకాణాల్ని మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈసందర్భంగా అశ్వారావుపేట వ్యవసాయ శాఖ ఏడిఏ రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సు కలిగిన విత్తన కంపెనీ విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు రశీదును ఇవ్వాలన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాల స్టాక్‌కు డీలర్లు తమ షాపుల ఎదుట స్టాక్ బోర్డులో వివరాలు ప్రతి రోజు ఉంచాలన్నారు. రైతులు అడిగిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఓ వినయ్, ఏఈవోలు, పాల్గొన్నారు.